

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 18 | అక్టోబర్ | 2023 | పేజీలు: 8


## గాయత్రి పీఠం ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్న పూజలు



**చింతపల్లి అక్టోబర్ 17 (మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) గాయత్రి పీఠం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గాయత్రి పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ క్రొవ్విడి సాయిబాబా శాస్త్రి నేతృత్వంలో దుర్గాదేవి(గాయత్రి మాత) అలంకరణ తరుణంలో మంగళవారం శాస్త్రక్తంగా పూజలు. నిర్వహిస్తున్నారు. భాజపా బలపరిచిన షాద్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి వర్ధన్ రెడ్డి దంపతులు దుర్గాదేవి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరు కృషి చేయాలన్నారు.

# కనబడని... కమల... వికాసం...!

- సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న బిజెపి శ్రేణుల హడావుడి ఎక్కడ
- పార్టీ పరిస్థితిని చూసి చతికిల పడుతున్న జిల్లా నాయకత్వం
- ఎందుకో కాషాయనాధులలో కనపడని జోష్
- అభ్యర్థుల ఎంపిక ఆలస్యంతో ఆశావాహుల అయోమయం
- ఇప్పటికే కొందరు నేతలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలతో సంప్రదింపులు



**సూర్యాపేట అక్టోబర్ 17 మనం ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ రెట్టింపు ఉత్సహంతో ముందుకు సాగుతుంటే కమలదళం మాత్రం ఉలుకుపలుకు లేని విధంగా ఎక్కడవేసిన గొంగళి అన్న చందంగాకనిపిస్తుంది...... ఇందుకు కర్ణుడు చావుకు వెయ్యి కారణాలు అన్న చందంగా పార్టీ పరిస్థితి తయారైంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో సూర్యాపేటజిల్లాలోని పార్టీ క్యాడర్ చల్లబడ్డట్టు కనిపిస్తుంది...... రెట్టింపు ఉత్సహంతో ఉన్న ఆ పార్టీ క్యాడర్ ఒక్కసారిగా నైరాష్యానికి గురి అయింది.... బిసిలో బలమైన నాయకుడిగా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుని పార్టీని కూడా తనదైన శైలీలో అగ్రగామిగా నిలిపిన బండి సంజయ్ అధ్యక్ష బాధ్యతల నుండి వైదొలగడంతో రాష్ట్రంతో పాటు జిల్లాలో కూడా కమలం చరిష్మా మసకబారింది.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలన్నింటికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులే సగానికి పైగా ఉన్నా దాని అవశ్యకతను సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాషాయదళం విఫలమైందనే విమర్శలు, ఆ పార్టీ నాయకుల నుండే వినపడుతుంది..... ఇటివల పలు విషయాలలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున విధానాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయనే ఆపవాదు పార్టీలో సైతం చర్చనీయాంశంగా మరింది..... దీంతో రాష్ట్రంలో భాజాపా, బిఆర్ఎస్ **మిగతా 2లో...**




## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జండగే హనుమంతు కొండిబా



**భువనగిరి, అక్టోబర్ 17 (మనం న్యూస్):** ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కావలసిన అన్ని చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టరు జెండగే హనుమంతు కొండిబా సెక్టార్ అధికారులకు సూచించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారుల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలను తీసుకోవాలని, సెక్టార్ అధికారుల విధి విధానాల హ్యాండ్ బుక్స్ లోని నియమాలను, మార్గదర్శకాల పట్ల క్షుణంగా అవగాహన కలిగి వుండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వల్నరబుల్ మ్యాపింగ్ చేయాలని, ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలు ఉన్న చోట తరచూ సందర్శించాలని, బెదిరింపులకు పాల్పడిన వారిపై నిఘా పెట్టడం చేయాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బూత్ లెవల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవగాహన కలిగించేలా పని చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా కార్యాచరణ ఉండాలని తెలిపారు. పోలింగ్ సజావుగా జరుగాలంటే పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, టాయ్లెట్స్ తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగే కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ కాస్టింగ్ కోసం కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని, వసతులు కల్పించిన అనంతరం పూర్తి వసతులు ఉన్నాయని ధృవీకరణ నివేదిక సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఓటరు టర్న్ అవుట్ మీద శ్రద్ధ పెట్టాలని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ వంద శాతం అమలయ్యేలా చూడడం, పోలింగ్ రోజున చేయవలసిన పనులు, ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు తేవలసిన 12 రకాల గుర్తింపు కార్డులపై ప్రచారం, పోలింగ్ స్టేషన్ లోపల, పోలింగ్ స్టేషన్ బయట చేపట్ట వలసిన నిబంధనలు, పోలింగ్ రోజున పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేయు విధానం, పోలింగ్ ఎజెంట్లు ఉండేలా చూడడం, తదితర అంశాల పట్ల అవగాహనతో ఎన్నికల **మిగతా 2లో...**

## రసవత్తరముగా మారుతున్న కోదాడ రాజకీయం



**కోదాడ,అక్టోబర్ 17మనం న్యూస్:** కోదాడ టిఆర్ఎస్ అసమ్మతి నేతలను కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ పీసీసీ చీఫ్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి.కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు బిఆర్ఎస్ పార్టీ నుండి బీఫాము ఇవ్వడంతో అదే పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, బిఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్చార్జ కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం (బాబు),మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఇతర ముఖ్యమైన నాయకులు గత కొన్ని నెలలుగా అధిష్టానానికి తమ అసమ్మతి **మిగతా 2లో...**

## ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం సిద్ధంగా ఉండాలి

- సెక్టోరియల్ పోలీస్ అధికారులకు పోలింగ్ కేంద్రాల పైన పూర్తి అవగాహన ఉండాలి
- జిల్లా యస్.పి కె.అపూర్వ రావు

**నల్గొండ-అక్టోబర్ 17(మనం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులకు తమ పరిధిలో ఉన్న పోలీస్ కేంద్రాల పై అవగాహన, అన్ని ఏర్పాట్లతో పూర్తి సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అపూర్వ రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ఆడిటోరియంలో సెక్టోరియల్ పోలీస్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు,చేపట్టవల సిన చర్యలపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు **మిగతా 2లో...**



## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేదర్, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి సిబ్బంది పాల్గొన్నారు.

## రసవత్తరముగా మారుతున్న కోదాడ రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

గళాన్ని వినిపిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే.బిఆర్ఎస్ అధిష్టానం మల్లయ్య యాదవ్ కు బిఫామ్ ఇవ్వడంతో అసమ్మతి నాయకులు అలక పూనారు.మంగళవారం ఉత్తమ్ కుమార్ రెడ్డి,చందర్ రావు ను శశిధర్ రెడ్డిలను కలిసి తమ పార్టీలోకి రావలసిందిగా ఆహ్వానించారు. అంతేకాకుండా చందర్ రావు నివాసంలో భోజనం కూడా చేశారు.కాని అసమ్మతి నాయకులు ఇంకను వారి అభిప్రాయాన్ని వెలువరించలేదని సమాచారం.కొంతమంది నాయకుల నుంచి వినిపిస్తున్న మాటలు మేమందరం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సుముఖంగా ఉన్నామని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటం తో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు.చెక్ పోస్టు ల దగ్గర, ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం,క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనలు చేశారు. టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులలో ఉండే అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను అధికారులకు తెలియజేశారు . పోలింగ్ రోజు, ముందు రోజు పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. ఎన్నికల కోడ్ సమయంలో ర్యాలీలు, మీటింగ్ లకు ఎన్నీకల నిబంధనలకు లోబడి అనుమతులు ఇచ్చుట పై పలు సూచనలు చేశారు.

పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,చౌటుప్పల్ డిఎస్పీ మోగిలయ్య, డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా నాయక్,సిఐలు, ఎస్సై లు మరియు సెక్టరియల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కనపడని...కమల...వికాసం...!

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కతాటి ముక్కలేన నే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడటం గమనార్హం.....రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గతంలో మాదిరిగా బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్న సామాన్యులు మాత్రం నమ్మడంలేదనే విమర్శ ఆ పార్టీ వర్గాల నుండే వినపడుతుంది....

**పెట్రోల్ వంటగ్యాస్ పెంపుతో ప్రజల్లో వ్యతిరేకత**

కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నిత్యవసర వస్తువులైన పెట్రోల్, వంట గ్యాస్ ధరలు భారీగా పెంచడంతో సామాన్య ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత మొదలైంది..... ముఖ్యంగా వంట గ్యాస్ ధరను మూడింతలు పెంచడంతో మహిళ ఓటర్లు బాజాపాను ఈ ఎన్నికల్లో విశ్వసించని పరిస్థితి ఏర్పడింది..... ఏ నియోజకవర్గంలోనైన పురుషులతో సమానంగా మహిళా ఓటర్లు కలిగి ఉండటంతో కమలం పార్టీ పోటీ చేసే సెగ్మెంట్‌లలో మహిళ ఓటర్ల ప్రభావం తప్పకుండా పడుతుందని, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**జిల్లాలో కనిపించని కాషాయ చరిష్మా**

జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాలలో భారతీయ జనతా పార్టీ ప్రస్తుత పరిస్థితుల్లో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తే డిపాజిట్లు కూడా దక్కని పరిస్థితి ఏర్పడటం ఖాయమని రాజకీ య పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు..... నాలుగు నియోజకవర్గాలలో సూర్యాపేట మినహా మిగిలిన తుంగతుర్తి, హుజుర్‌నగర్, కోదాడ లలో ఆ పార్టీ అంతంతం మాత్రమే ఉంది..... రానున్న సార్వత్రిక ఎన్నికలను ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వాలు ఏలా వ్యవహరించనున్నాయో వేచి చూడాలి మరి.

## కాంగ్రెస్‌లోకి వలసల పర్వం



కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 17 మనం న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలోకి వలస పర్వం కొనసాగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చివ్వెంల మండలం వల్లభాపురం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులతో కలిపి 50 మంది కార్యకర్తలు రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన నివాసంలో హస్తం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ... అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాడం ఖాయమని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. చేరిన వారిలో యాట నరహరి, రామకృష్ణ, శ్రీకాంత్, మస్తాన్, సంజీవ, యూత్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### డిఎంహెచ్‌ఓ కొండల్ రావు



**వేములపల్లి అక్టోబర్ 17(మనం న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి మహిళకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలనిడి ఎం హెచ్ ఓ కొండల్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఆరోగ్య కేంద్రం ద్వారా మహిళలకు అందుతున్న సేవలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించి మాట్లాడారు. మహిళా ఆరోగ్య కేంద్రానికి అధిక సంఖ్యలో మహిళలు వచ్చేలా చూడాలన్నారు. మహిళలకు అందిస్తున్న వైద్య సేవలో భాగంగా ఎంతమంది ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు, ఎంతమందికి వైద్య పరీక్షలు చేస్తున్నారు, ఎంతమందికి మందులు ఇచ్చి ఎంతమందిని రిఫర్ చేస్తున్నారు అని వైద్యాధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేసి మహిళలకు అందించే ప్రధానంగా 8 రకాల వైద్య పరీక్షలపై ఆరా తీశారు. సిబ్బంది సమయపాలన పాటించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని రోగుల పట్ల అశ్రద్ధ వహించకుండా అన్ని రకాలుగా వారికి సహకరిస్తూ వైద్య సేవలందించాలన్నారు. గర్భిణీలకు వారు తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు సంపూర్ణ పౌష్టికాహారం తీసుకునేలా వారికి తగు సలహాలు సూచనలుచేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిని సుచరిత, సిహెచ్‌ఓ స్వామి, పీహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి, ఎల్ టి శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ శౌరీలు, ఫార్మసిస్ట్ శోభ, నరేష్,శ్రీను,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జీని మర్యాధపూర్వకంగా కలిసిన ఎస్పీ

**సూర్యాపేట అక్టోబర్ 17 మనం ప్రతినిధి:** నూతనంగా ఎస్పీ రాహుల్ హెగ్డే బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం జిల్లా జడ్జీ రాజగోపాల్‌ను మర్యాధపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్జీ ఎస్పీకి శుభకాంక్షలు తెలిపారు. అనంతరం పెండింగ్ కేసులు, కేసుల డిస్పోసల్, నేరస్తులకు శిక్షల అమలు వంటి పలు అంశాలపై చర్చించారు.



## స్ట్రాంగ్ రూమ్‌కు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది: కలెక్టర్

**సూర్యాపేట అక్టోబర్ 17 మనం ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పట్టుబడిన నగదు, వస్తువులను ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లో భద్ర పరిచడం జరిగిందని, స్ట్రాంగ్ రూమ్‌కు పటిష్టబందోబస్తును ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్, ఎన్నికల విభాగం, మీడియా సెంటర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎన్నికల నియమావళి తప్పక పాటిస్తు నియమించిన బృంధాలు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పోలీస్ బృంధాలు నిరంతరం తనిఖీలు చేపట్టి నగదు బంగారం, వెండి వస్తువులను ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లో భద్ర పరచాలని తెలిపారు. జిల్లా స్థాయిలో గ్రివెన్స్ కమిటీ సదరు బాధ్యుల ఆధారాలను పరిశీలించి త దుపరి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మీడియా సెంటర్‌కు వీలైనంతలో ఎన్నికల సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటిఓ అనిల్ కూమార్, డిపిఆర్ఓ రమేష్ కూమార్, ఏఓ సుదర్శన్‌రెడ్డి, డిఎల్ఓ లక్ష్మీనారాయణ, తదిత రులు పాల్గొన్నారు.



**అధికారి అనుమతిలేకుండా విధులకు గైర్హాజరు కావొద్దు: కలెక్టర్**

ఎన్నికల సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది రిటర్నింగ్ అధికారి అనుమతిలేకుండా విధులకు గైర్హాజరు కాకుడదని,సిబ్బంది స్థానికంగా ఉండి బాధ్యతగా విధులను నిర్వహించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సూచించారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్ సిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి ఎన్నికల సిబ్బంది, ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని, ఎన్నికల కోడ్ ఉల్లం ఘనపై సివిజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియో, ఫోటోలతో పిర్యాధు చేయవచ్చునని, టోల్ ఫ్రీ నెం: 1950, కలెక్టరట్ నెం: 6281492368 కు 24 గం. పాటు పిర్యాధు చేయవచ్చునని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఉద్యోగి నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాల్సిందేనని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృంధాల పనితీరుపై మండలాల వారిగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి, ఆర్‌డిఓ వీర బ్రహ్మాచారి, డీఓస్పీలు నాగభూషణం, రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇచ్చి గెలుస్తామనే ఆహంకారంతో బిఆర్ఎస్ నాయకులు విర్రవిగుతున్నారు

**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 17, మనం న్యూస్:** డబ్బులు ఇచ్చి గెలుస్తామనే ఆహంకారంతో బిఆర్ఎస్ నాయకులు విర్రవిగుతునారని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి , మునుగోడు నియోజక వర్గ ఇంచార్జీ చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని రాచకొండ, కడీలాబాయితండా, ఐదుదోనల్‌తండా, తుంబాయి తండా, చిమిర్యాల, శేరిగూడెం, మహమ్మాదబాద్ గ్రామాల్లో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో ఆయాన పాల్గోని మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ప్రతి ఓటుకు డబ్బులు ఇచ్చి మరో ఐదు సంవత్సరాలు గద్దెమిద కుర్చోని పాలించాలని చూస్తునారన్నారు.వారి ఇష్టానుసారం వాల కుటుంభ సభ్యులకు ఇంటికో ఉద్యోగం వస్తది కాని మాములు ప్రజలకు మాత్ర ఒక్క ఉద్యోగం కూడా లేదన్నారు. తోమ్మిది సంవత్సరాలు ఉద్యోగ నోటీఫికేషన్ వేస్తు రద్దు చేస్తు నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తునారన్నారు. గతంలో కాంగ్రేస్ పార్టీ విధ్యార్ధులకు అన్ని రకాల ప్రోత్సహకాలు అందజేస్తు బారిగా ఉద్యోగాలు భర్తి చేశారన్నారు. గతంలో కాంగ్రేస్ పార్టీ ఇండ్లు లేని



ప్రజా చైతన్యయాత్రలో పాల్గోన్న చలమల్ల కృష్ణారెడ్డి

నిరుపేదలకు ఇచ్చిన ఘనత కాంగ్రేస్ పార్టీదన్నారు.ఇంద్రమ్మ హాయంలోనే ప్రతి ఒక్క నిరుపేదలకు అండగా వున్న పార్టీ కాంగ్రేస్ పార్టీ మాత్రమే అని అన్నారు.కాంగ్రేస్ పార్టీ ఆధికారంలోకి వస్తే ఇల్లు లేని నిరుపేదలకు జాగతో పాటు రూ.5లక్షల రూపాయాలను అందజేస్తామ న్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్రూం ఇండ్లను ఇస్తానన్ని 9సంవత్సరాలుగా ఇండ్లను ఇవ్వకుండా కాలయాపన చేసి ఎన్నికల సమయంలో రూ.3లక్షలు ఇస్తానని మాయా మాటలు చేబుతునారన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే మహలక్ష్మి పథకం కింద నిత్యవసర సరకుల ఖర్చు కోరకు ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2500, 500లకు గ్యాస్ సిలిండర్, అందజేయనున్నట్లు తెలిపారు.500లకే గ్యాస్ సిలిండర్ అని సంవత్సరం నుండి కాంగ్రేస్ పార్టీ చెబుతుంటే కేసిఆర్ 400లకే అంటు మాయా మాటాలు చెబుతున్నారు. వృద్దులకు 4వేల ఫించన్ ఇస్తామని కాంగ్రేస్ అంటుంటే కేసిఆర్ మాత్రం 5వేలు ఇస్తానని మాయామాటలు చెబుతున్నారన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వంలో 9 రకాల సరుకులు అందజేసిందన్నారు. నేడు బిఆర్ఎస్ పార్టీ బియ్యాం మాత్రమే అందజేస్తుదన్నారు.రైతులకు, నిరుపేదలను కాంగ్రేస్ పార్టీ కంటికి రెప్పలాగా కాపాడు కుంటుదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, మందుగుల బాలకృష్ణ, గుడూరి వెంకట్‌రెడ్డి, రాసమల్ల యాదయ్య, రిత్తిపల్లి యాద య్య, జక్కిడి చంద్రారెడ్డి, జున్ను, తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధి సంక్షేమాలు గడపగడపకు వివరించాలిః ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



**తుంగతుర్తి అక్టోబర్ 17 మనం న్యూస్ః** నియోజకవర్గంలో రానున్న శాసన సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాలులో నిర్వహించిన నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి మండలాల బూతు స్థాయి కమిటీలు, గ్రామ, మండల శాఖల కమిటీల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రతి బూతు కమిటీ సభ్యుడు వంద నివాసాలకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలని, దానికి అనుకూలంగా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా తెలియజేయాలని సూచించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేయాలని ముఖ్యంగా దళిత, బీసి బంధులు, గృహలక్ష్మి,రైతు బీమా, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, ఆసార ఫెన్షన్‌లాంటి పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు. అలాగే బిజెపి కాంగ్రెస్ పాలిత ప్రాంతలలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ఏవిధంగా అమలు అవుతున్నాయో కళ్లకు కట్టినట్లు తెలియజేయాలని, దీంతో ప్రతి పక్ష పార్టీల డొల్లతనం ప్రజల ముందు బయటపెట్టినట్లు అవుతుందని, సాగు, త్రాగు నీరుతో తుంగతుర్తి నియోజకవర్గంలో, అటు వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో గులాబి జెండా ఎగరటం ఖాయమని జోస్యం చెప్పారు. అనంతరం వివిధ పార్టీలకు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో గులాబి పార్టీలో చేరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగే ంధర్‌రావు, ఎస్ఎ రాజాక్, మూడు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## సంపదనంతా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్న ప్రధాని







**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 17 మనం న్యూస్ః** దేశంలోని సంపదనంతా కార్పోరేట్ శక్తులకు అక్రమంగా, అప్పనంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి కట్టబెడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విఘ్నేశ్వర ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రానున్న ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీలను ఓడించి తీరాలనిపిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాద చర్యలకు పాల్పడుతూ మేధావులను, జర్నలిస్టుల హక్కుల కార్యకర్తలను అంతం చేసిందని, లాభాలలో ఉన్న ఎల్ఐసి, రైల్వే, పోస్టల్, విమానయానం, విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అంబానీ, ఆదానీలకు కట్టబెడుతున్నాడని, రెండోవసారి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలపై మోయలేని భారాన్ని మోతున్నాడని అన్నారు. రాష్ట్రంలో గత ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను నేరవేర్చకుండా, కొత్త హామీలు ఇవ్వడంలో అర్థంలేదని, మంత్రులు హరీష్‌రావు, కేటిఆర్ ప్రకటనలు అవకాశవాదంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మల్లు నాగార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, శ్రీరాములు, శేఖర్‌రావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, ఏక లక్ష్మి, తదితరులుపాల్గోన్నారు.

## వెలిశాల చెక్ పోస్ట్ వద్ద రూ.1,66 లక్షలు పట్టివేత



**తిరుమలగిరి అక్టోబర్ 17 మనం న్యూస్ః** మండల పరిధిలోని వెలిశాల చెక్ పోస్టు వద్ద పోలీసులు వాహానాలు తనిఖీ చేస్తుండగా మంగళవారం రూ. 1,66 లక్షలతో పాటు, చీరలు, డ్రెస్ మెటీరియల్స్ బయట పడ్డాయి. ఎన్నికల కోడ్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఫ్లెయింగ్ స్కాడ్ దారా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా లగ్గేటి రమేష్, గొట్టి రవిల నుండి నగదు, మెటీరీయల్ పట్టుకున్నామని, వీటిని కలెక్టర్ వెంకట్రావ్‌కు పంపినట్లు తెలిపారు.

## అవకాశం ఇవ్వండి అభివద్ధి చేసి చూపిస్తా

- అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు నాపై ఉండాలి
- స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు



**హుజూర్‌నగర్,అక్టోబర్17,మనంన్యూస్ః** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఓజో ఫౌండేషన్ చైర్మన్, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు నియోజకవర్గస్థాయి బూత్‌కమిటీ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో రఘున్న భరోసా యాత్ర పేరుతో ప్రజలందరిని కలుసుకుని నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలియజేస్తానన్నారు. ఇప్పటికే ఓజో ఫౌండేషన్ ద్వారా యువతియువకులకు మహిళలకు, నిరుపేద కుటుంబాలకు ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు అందించానని పార్టీలకు అతీతంగా గ్రామాల్లో శిదిలావస్తలో ఉన్న బడి-గుడిలలో మౌలిక వసతులు కల్పించానన్నారు. నూతన దేవాలయాలు, కులసంఘాలకు ఎంతో సహాయసహకారం అందించానన్నారు. మీ ప్రాంతానికి చెందిన వాడినని మీ బిడ్డగా ఆశీర్వదించి ఒక సారి అవకాశం కల్పించాలన్నారు. రాజకీయాలకు కులమతాలకు అతీతంగా ప్రజలు నన్ను గెలిపిస్తారన్న నమ్మకం ఉందని 10వేల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బూత్‌స్థాయిలో కమిటీ సభ్యులు సింహం గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించేందుకు సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కుక్కల వెంకన్న, శివారెడ్డి, ఆవులపాటి శ్రీను, నెమ్మోజు సాయి, బొమ్మకంటి సైదులు, పిల్లుట్ల సాయి, సురేష్, నరేష్, ఓజో టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదాసు గోపి



**హుజూర్‌నగర్, అక్టోబర్17,మనంన్యూస్ః** ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాదాసు గోపిని నియమించారు. మంగళవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రజాభవన్‌లో జరిగిన ఎంఆర్‌పీఎస్ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఇంఛార్జ్ అంజన్నమాదిగ, నియోజకవర్గ ఇంఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదాసు గోపిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదాసు గోపి మాట్లాడుతూ..... మాదిగ రిజర్వేషన్ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏ పిలుపు ఇచ్చిన నిజాయితీగా పనిచేస్తానని తన నియామకానికి సహకరించి ఎంఆర్‌పీఎస్ జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు

- 47లీటర్ల సారా పట్టివేత
- 3గురిపై కేసు నమోదు



**హుజూర్‌నగర్,అక్టోబర్17,మనంన్యూస్:** నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, సూర్యపేట డీటీఎఫ్, నల్గొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో వేరువేరుగా నిర్వహించిన దాడులలో మఠంపల్లి మండలం చౌటపల్లికి టీవీఎస్‌ఎక్స్‌ఎల్ మోటర్ సైకిల్‌పై 15లీటర్ల సారా తరలిస్తున్న భూక్య గోవింద్ అనే వ్యక్తిని పట్టుకుని వాటిని సీజ్ చేశారు. కొత్తతండాకు చెందిన భూక్య సేవ నుండి 15లీటర్ల సారా,బానోత్ కొండా నుండి 15లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి సారాను,3టీవీఎస్‌ఎక్స్‌ఎల్ మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎస్‌ఐలు వెంకన్న, జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శివకృష్ణ, శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, సిబ్బంది నాగరాజు, నాగయ్య, రఫీ, నాగరాజు, ధనుంజయ్, నరేష్, నాగమణిలు ఉన్నారు.

## శ్రీ అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు

**హుజూర్‌నగర్,అక్టోబర్17,మనంన్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో మంగళవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణ దేవిగా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యలు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య, అనంతలక్ష్మి దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో... పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని శ్రీ అన్నపూర్ణదేవి గా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి దయనంద్, భక్తులు పాల్గొన్నారు.



## ఓంకార్ వర్ధంతి




**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్17(మనం న్యూస్):** ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 15వ వర్ధంతిని మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో ఆపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నలుగురి రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం పోరాడిన మహానీయుడని కొనియాడారు. తన తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన నిలబడ్డాడని అన్నారు. నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కుందుకూరి మహేష్, ప్రజాపంతా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, డివిజన్ కార్యదర్శి ఎర్ర అనిల్, నర్సయ్య, సట్టు నర్సయ్య, రాంమ్మూర్తి, వేముల పెద్ద నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు



**గరిడేపల్లి,అక్టోబర్17,మనంన్యూస్:** మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ అబద్ధపు ఆచరణ కానీ హామీలను ప్రజలు నమ్మరన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ ఎస్ నుండి ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం కాంగ్రెస్ విజయానికి చిహ్నమన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో చెన్నగాని సాంభయ్య ఆధ్వర్యంలో చెన్నగాని రామయ్య, నర్సింహరావు, సూరయ్య, వెంకన్న, లింగన్న వారి అనుచరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, గుండు రామాంజి, యరగాని నాగన్న, సీతారాంరెడ్డి, చాంద్‌పాషా, కందుల వెంకటేశ్వర్లు, దుగ్గి రామారావు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఇంఛార్జి ఎంపీడీవోగా ఎస్‌డి ఇమామ్ బాధ్యతల స్వీకరణ



**నడిగూడెం, అక్టోబర్17(మనం న్యూస్):** మండల పరిషత్ కార్యాలయంలో సూపరిటెడెంట్‌గా పనిచేస్తున్న ఎస్‌డి ఇమామ్ జిల్లా కల్టెర్ ఉత్తుర్వుల మేరకు ఇంఛార్జి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు మంగళవారం తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న ఎం. ఎర్రయ్యను డీఆర్‌డీఏ కార్యాలయమునకు డిప్యూటేషన్‌పై పంపినట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ఐకేపీ కార్యాలయంలో సమీక్ష సమావేశం



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్17(మనం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ఐకేపీ కార్యాలయంలో సంబంధిత అధికారులతో తహసిల్దార్ జక్కి శ్రీనివాస్‌లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈసీజన్‌లో మండలంలో 20 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులు ఆరబెట్టిన శుభ్రం చేసిన ధాన్యాన్ని తీసుకరావాలని కోరారు. రెండు మూడు రోజుల్లో కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈకార్యక్రమంలో ఏవో శశిదర్‌రెడ్డి, ఏపీఎం మల్లేష్, అధ్యక్షురాలు జయమ్మ, సీసీలులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా చెక్ పోస్ట్ పరిశీలించిన ఎస్పీ



సూచనలు చేస్తున్న ఎస్పీ

**తిరుమలగిరి, అక్టోబర్17(మనం న్యూస్):** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధి తిరుమలగిరి పాత గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన సూర్యాపేట-యాదాద్రి జిల్లాల అంతర్ జిల్లాల సరిహద్దు చెక్ పోస్ట్‌ను సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే మంగళవారం సందర్శించి వాహనాలు తనిఖీలు పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ నందుప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తనిఖీ సందర్బంగా దొరికిన మద్యం డబ్బులను స్వాదీనం చేసుకొని వివరాలను రికార్డులో నమోదు చేయాలని కోరారు. పోలీసు తనిఖీల్లో సాధారణ ప్రయాణికులకు స్థానిక ప్రజలకు అసౌకర్యం కలగకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ టీమ్ సిబ్బందితో ఇతర అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తు అక్రమ రవాణా జరగకుండా చూడాలని ఆదేశించారు. పౌరులు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా రక్షణ కల్పించాలన్నారు. ఆయన వెంట డీఎస్పీ నాగభూషణం, తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల పోలీ మోడల్ అధికారి డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచి సీఐ రాజేష్, ఎకలక్షన్‌సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, సీఐలు శివశంకర్, మురారి, ఎస్‌ఐలు ప్రవీణ్, సైదులు, ప్రసాద్, అంజిరెడ్డి, రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు ఎక్కడ...?



**తుంగతుర్తి: అక్టోబర్ 17,( మనం న్యూస్ )** పేరుకు 24 గంటలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సేవలందిస్తున్నారని ఒకవైపు చెప్తుంటే వాస్తవ పరిస్థితి మరోలా ఉంది వివరాలు కెళ్తే మండల కేంద్రంలోని 30 పడగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో తొమ్మిది మంది డాక్టర్లు రోగులకు సేవలందిస్తున్నారని అధికారులు చెప్తున్నారు కానీ మండల కేంద్రానికి చెందిన లింగమ్మ మంగళవారం సాయంత్రం పాముకాటు గురైంది చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో లేకపోవడంతో గురైన మహిళ బంధువులు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేసే డాక్టర్లు సిబ్బంది ప్రతిరోజూ సూర్యాపేట నుండి ఉదయం వచ్చి మధ్యాహ్నం వరకే వెళ్ళిపోతున్నారని దీంతో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సాయంత్రం రాత్రి వేళల్లో కూడా డాక్టర్లను అందుబాటులో ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## టీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి



**తిరుమలగిరి, అక్టోబర్17(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గంలో మూడవసారి టీఆర్ఎస్ జండా ఎగరడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కోరారు. మంగళవారం తిరుమలగిరి పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ జాజిరెడ్డిగూడెం, నాగారం, తిరుమలగిరి మున్సిపాలిటి తిరుమలగిరి మండలాలుబూత్ ఇంఛార్జిల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసమావేశాన్ని దూషించి ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ 100 కుటుంబాలను కలిసి కేసీఆర ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని చెప్పారు. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని సాగు తాగునీరు సమృద్ధిగా లబిస్తుందని వివరించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్‌రావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్. రఘునందన్‌రెడ్డి, కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, సోమేష్, తిరుమలగిరి ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతి, ప్రజాప్రతినిదులు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బూత్ ఇంఛార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక




**మునుగోడు అక్టోబర్ 17(మనం న్యూస్)** మునుగోడు మండలం కొరటికల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం రోజున మునుగోడు నియోజకవర్గ%శీ% ఇన్చార్జ్ టీపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకరాజు శంకర్, కుతాటి సురేందర్, పిట్టల లింగస్వామి,రొమ్ముల యాదయ్య, అయితగోని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి దేవాలయంలో నల్లమోతు భాస్కరరావు కుటుంబ సభ్యుల పూజలు

**దామరచర్ల సెప్టెంబర్ 17 (మనం న్యూస్):** దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామీ దేవాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ (భారత రాష్ట్ర సమితి) ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ.నల్లమోతు భాస్కర్ రావు గారితో పాటు సతీమణి శ్రీమతి జయ, కుమారులు చైతన్య, సిద్దార్థ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు చేసారు, ఈ సందర్భంగా ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, ఘన స్వాగతం పలికారు భాస్కర్ రావు దంపతులను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాలువాలతో సత్కరించారు దర్శనానంతరం వేదపండితులు భాస్కర్ రావు దంపతులకు ఆశీర్వచనం అందించారు, ఆలయ చైర్మన్ కొందుటి సిద్దయ్య వారికీ తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం దామరచర్ల మండలంలోని వాడపల్లి గ్రామంలో వాడవాడల ప్రగతియాత్రను చేపట్టారు, ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసారు.వీదుల్లో మహిళా కోలాట బృందం స్వాగతం పలకగా పలువురు మహిళలు హారతులతో ఆశీర్వదించారు. ప్రగతి యాత్రను ఉద్దేశ్శించి బి.ఆర్.ఎస్ (భారత రాష్ట్ర సమితి) ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు గారు మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం కె.సి.ఆర్ ప్రభుత్వం నిరంతరం పాటు పడుతుంది అని అన్నారు, కె.సి.ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత పదేండ్లలో ఎంతో అభివృద్ధి జరిగింది అని అన్నారు, పేద ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత తమదేనన్నారు, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందించడం జరుగుతుంది అని అన్నారు, వాడపల్లి గ్రామంలో



వివిధ అభివృద్ధి, సంక్షేమం పథకాల కోసం 35 కోట్ల 1 లక్ష 39 వేల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది అని తెలిపారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా 11 కోట్ల 56 లక్షల 36 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు, మిషన్ భగీరథ పథకం కింద 1 కోటి 93 లక్షల రూపాయలు, 15వ ఆర్థిక సంఘ నిధులు 2 కోట్ల 43 లక్షల రూపాయలు, రోడ్ల కోసం పంచాయత్ రాజ్ శాఖ ద్వారా 5 కోట్ల 90 లక్షల రూపాయలు, %=ఒదీ% శాఖ ద్వారా 98 లక్షల రూపాయలు, విద్యుత్ సరఫరా కొరకు విద్యుత్ శాఖ ద్వారా 2 లక్షల 25 వేల రూపాయలు, తెలంగాణ పల్లె ప్రగతి కింద 21 లక్షల 70 వేల రూపాయలు, మన ఉరు మన బడి పథకం ద్వారా 8 లక్షల 57 వేల రూపాయల నిధులను ఖర్చు చేసి అభివృద్ధి పనులను చేపట్టామని వివరించారు. గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్దిదారులకు 23 కోట్ల 45 లక్షల రూపాయల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు, ఆసరా పెన్షన్ల పంపిణి కింద 629 మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు 11 కోట్ల 68 లక్షల రూపాయలు, కళ్యాణ లక్ష్మి %ఒ% షాది ముబారక్ పథకం కింద 148 మంది లబ్దిదారులకు 1 కోటి 42 లక్షల రూపాయలు, రైతు బంధు పథకం కింద 905 మంది లబ్దిదారులకు 5 కోట్ల 38 లక్షల రూపాయలు, సి.ఎం సహాయనిధి ద్వారా 80 మందికి 27 లక్షల 71 వేల రూపాయలు, రైతు భీమా పథకం కింద 3 రైతు కుటుంభాల నామినిలకు 15 లక్షల రూపాయలు, 630 మంది రైతులకు ప్రీమియం చెల్లింపు లో భాగంగా 1 కోటి 19 లక్షల రూపాయలు, కులవృత్తులకు చేయూత నిచ్చే విధంగా బి.సి బంధు పథకంలో భాగంగా 6 గురు లబ్దిదారులకు 6 లక్షల రూపాయలు, బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణి, చేపల పంపిణి, కె.సి.ఆర్ కిట్లు, కంటి వెలుగు తదితర సంక్షేమ పథకాల కోసం నిధులను ఖర్చు చేయడం జరిగింది అని వివరించారు, అంతేకాకుండా రానున్న ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి గారు, డీ.సీ.ఎం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, ఎం.పి.పి నందిని రవితేజ, జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరామ్, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ దామరచర్ల మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, సర్పంచ్ కొందూటి మాధవి, కొత్త మర్రెడ్డి, ఎం.పి.టి.సి కామేపల్లి అనంతలక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అద్యక్షులు చిట్టిపోలు సైదయ్య, బుల్లెట్ ఆనంద్, ఆశీర్వాదం, బైరం గోపి, కొందుటి బుజ్జి, నీరుకంటి శ్రీనివాస్, వినోద్ నాయక్, లాల్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ భువనగిరి అసెంబ్లీ ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి తెలిసేలా ప్రజలకు చేరవేయాలి...

**భువనగిరి, అక్టోబర్ 17 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని ఎమ్ ఎన్ ఆర్ గార్డెన్స్ పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మిషన్ తెలంగాణ 2023 ఎన్నికలలో భాగంగా భువనగిరి నియోజకవర్గంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం అసెంబ్లీ కన్వీనర్ చిక్క క్రిష్ణ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల ఇంఛార్జి సోము వీర్రాజు, శ్రీకాంత్, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మాజీ ఎమ్మెల్యే సత్యవతికి మరియు ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగ యువతి ప్రవళికకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మరియు సంక్షేమ పథకాలు బిజెపి కార్యకర్తలు ప్రతి ఇంటికి తెలిసేలాగా ప్రజలకు చేరవెయ్యాలనీ, శక్తి కేంద్ర ఇంఛార్జి లకు, బూత్ అధ్యక్షులకు అసెంబ్లీ ఎన్నికల కోసం దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. పార్టీ నిర్దేశించే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిన్చేందుకు ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చెయ్యాలని పిలుపునిచ్చారు. నీళ్ళు నిధులు నియామ కాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల పేరుతో నిధులు మింగేశాడనీ, ఉద్యోగాలు భర్తీ చెయ్యకుండా తన కుటుంబ సభ్యులకు రాజకీయ ఉద్యోగాలు ఇప్పించుకున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రతీ పతకంలో కేంద్ర ప్రభుత్వం వాట ఉందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గ్రౌండ్ లెవెల్లో పని చేసి భువనగిరి ఖిల్లా మీద బిజెపి జండా ఎగురవెయ్యాలని, అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్దులై పనిచేయాలని పిలుపుని చ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, పాశం భాస్కర్, కర్నాటి ధనుంజయ్, సి ఎన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్లా నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, దళిత మోర్చ జాతీయ నాయకులు వేముల అశోక్, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు మున్సిపల్ చైర్మన్ సుర్వి లావణ్య, మాజీ కౌన్సిలర్ పంచెద్దుల బలరాం , బీజేవైఎమ్ రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాద రాజు ఉమాశంకర్ రావు, వివిధ మండలాల అధ్యక్షులు నల్లమాసా శేఖర్ గౌడ్, సుధాకర్ గౌడ్, జంగా రెడ్డి, చొక్క రెడ్డి, డోర్నాల సత్యం మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవాని మాలదారులకు అన్నదాన కార్యక్రమం



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 17 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో భవానీ మాలదారులకు యాట వెంకటేష్ ఉపేంద్ర దంపతులు మంగళవారం అన్నదానం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా గురు భవానిలు మాట్లాడుతూ అన్ని ధానాలలో అన్నదానం గొప్పదని వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవాని గురు స్వాములు ప్రవీణ్, వేణు, శశి, మల్లేష్, హరికృష్ణ, నగేష్, హరికిషన్, తరుణ్, భాను, చరణ్, సందీప్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల తనిఖీలు రూ.170000 పట్టివేత

**చింతపల్లి అక్టోబర్ 16 (మనం న్యూస్):** సాగర్ హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన రహదారిపై పోలీసుల విస్తృత తనిఖీల్లో నగదు స్వాధీనం చేసుకున్నారు. చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్, వింజమూరు చెక్పోస్ట్ సమీపంలో వాహనాలను మంగళవారం విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. వ్యక్తి నుంచి రూ.181000 డబ్బులను ఎలాంటి ఆధారాలు లేకుండా రవాణా చేస్తున్నారు. డబ్బులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బెల్ట్ షాపులపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ చంద్రారెడ్డి, తులసి రామ్, స్వరూప్ సింగ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.


# పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన BRS పార్టీ నాయకులు



**మునుగోడు అక్టోబర్ 17(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జీడిమడ్ల పరమేష్ తండ్రి జీడిమడ్ల వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందదు విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, జిల్లా నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను, రావిరాల కుమారస్వామి, పందుల నరసింహ, వనం సురేష్, దుబ్బ రాజశేఖర్, దుబ్బ రవి, నకెరకంటివెంకన్న, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# సంతాన లక్ష్మిగా మహిషాసుర మర్ధిని అమ్మవారు





**అడవిదేవులపల్లి, అక్టోబర్ 17, (మనం న్యూస్ ):** మండల కేంద్రం లో వేంచేసియున్న శ్రీ మహిషాసుర మర్దిని దేవాలయంలో అమ్మవారు మంగళవారం నాడు శ్రీ సంతాన లక్ష్మి గా దర్శనమిచ్చారు. మొదటగా ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ ఆధ్వర్యంలో శ్రీ మహా గణపతి పూజ తదు పరి అమ్మవారికి శ్రీ సూక్త ప్రకారంగా పంచామృత అభిషేకాలు ,సహస్రనామాలతో, భూ సూక్త, దుర్గాసూక్త పారాయణములతో భక్తులు పూజలు ఘనంగా నిర్వహించారు .అనంతరం అమ్మ వారి ఆలయ ప్రగాణంలో బండి బ్రాహ్మయ్య దంపతుల పుత్రిక కు అన్నప్రాసన కార్యక్రమం ను ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ పాల్గొన్నారు.

# చంద్రయ్య స్థూపాన్ని ఆవిష్కరించిన దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



**చింతపల్లి అక్టోబర్ 17(మనం న్యూస్):** చింతపల్లి మండలం వింజమురి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య స్థూపాన్ని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన వ్యక్తి చంద్రయ్య అని ఆయన అన్నారు. చంద్రయ్య మరణం పార్టీ లోటు అని ఆయన తెలిపారు. చంద్రయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిల్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దండేటికార్ లలితా మోహన్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నట్వ గిరిధర్,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,మర్రు రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,చింతకుంట్ల విజయ్, ఎల్లంకి అశోక్,మర్ల వెంకటయ్య,ఉడుత అక్రం యాదవ్, ఈరటి మల్లేష్, బిచ్యనాయక్,చందర్ నాయక్,బాల్ సింగ్,నాదిరి శ్రీశైలం,బి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం



**అక్టోబర్ 17 మనం న్యూస్ :** త్రిపురారం మండల కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం అనుముల శ్రీనివాసరెడ్డి దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా త్రిపురారం మండల కేంద్రంలోని శివాలయం నందు ఏర్పాటుచేసిన దుర్గాదేవి పూజలలో మంగళవారం అన్నపూర్ణాదేవి అవతారం నాడు మహా అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస రెడ్డి కవిత దంపతులు ఏర్పాటు చేశారు. మహా అన్నదాన కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, భవాని స్వాములతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన ఓరుగంటి కిట్టు



**కోదాడ,అక్టోబర్ 17మనం న్యూస్:** కోదాడకు చెందిన వైశ్య సంఘం నాయకుడు పలు సేవా సంస్థలలో సభ్యునిగా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే ఓరుగంటి కిట్టు. హైదరాబాదులో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సీనియర్ నాయకులు ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో ఓరుగంటి కిట్టుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే పథకాలను చూసి ప్రజలు ఆకర్షితులై పట్టణాలలో గ్రామాలలో బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. రానున్న సాధారణ ఎన్నికలలో కోదాడ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట సంకినేని వెంకటేశ్వరరావు,బొబ్బ భాగ్యరెడ్డి, కనగాల నారాయణ,బొలిశెట్టి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 17 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మోట కొండూరు మండలం చాడ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు 50 మంది మంగళవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మోటకొండూరు మండలం చాడ గ్రామంలో నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పిలివేరు సతీష్, శనివారం నరేష్, దేవల వీలందర్, ఎండి జాకీర్, నాగిల్ల సురేష్, సకినాల చందు, చింత క్రింది శివశంకర్, వీరఘాని పవన్లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాల్గా సిద్దులు, కంకటి నరేష్ గౌడ్, ఎండి మహమ్మద్, వెంకటేష్ బెజ్జరబోయిన సతీష్, ముస్తాల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు సుభిక్షంగా ఉండాలంటే కె.సి.ఆర్ ప్రభుత్వం మళ్ళీ రావాలి

## మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ.నల్లమోతు భాస్కర్ రావు



**దామరచర్ల సెప్టెంబర్ 17(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలంటే మరో సారి కె.సి.ఆర్ ప్రభుత్వం రావాలని మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ.నల్లమోతు భాస్కర్ రావు అన్నారు..దామరచర్ల మండలం ఇర్కిగూడెం గ్రామంలో బి.ఆర్.ఎస్ ఎన్నికల ప్రగతి యాత్రను మంగళవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, దీంతో పాటు వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని అన్నారు. ఇర్కిగూడెం గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల కోసం 16 కోట్ల 42 లక్షల 78 వేల రూపాయలతో ప్రగతి పదంలో ముందుకు పోతుందన్నారు..గ్రామంలో అభివృద్ధి పనులలో భాగంగా పంచాయత్ రాజ్ శాఖ రోడ్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 15వ ఆర్థిక సంఘ నిధులు, తెలంగాణ పల్లె ప్రగతి, మన ఊరు మన బడి, విద్యుత్ సరపరా తదితర పనుల కోసం 4 కోట్ల 50 లక్షల 29 వేల రూపాయలు కేటాయించి అమలు చేయడం జరిగిందన్నారు. ఇర్కిగూడెం గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల్లో భాగంగా సి.ఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మి %ఢ% షాది ముబారక్, ఆసరా పెన్షన్లు, రైతు బంధు, రైతు భీమా, బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణి, చేపల పంపిణి, కె.సి.ఆర్ కిట్లు, కంటి వెలుగు తదితర సంక్షేమ పథకాల కోసం మొత్తం 11 కోట్ల 92 లక్షల 49 వేల రూపాయలు లబ్దిదారులకు అందజేయడం జరిగింది అని వివరించారు.....ఈ తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి గారు, డీ.సీ.ఎం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, జెడ్పీటీసీ అంగోతు లలిత హతీరామ్, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ దామరచర్ల మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, సర్పంచ్ లోట్లపల్లీ నాగేంద్రం, కోటిక వెంకటేశ్వర్లు, పద్మం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గోపాల్ రావు, జక్కుల అమరయ్య, గ్రామ శాఖ అద్యక్షులు దేగల పెద్ద గోపాల రావు, ఎం.డి షోయబ్, బైరం గోపి, వినోద్ నాయక్, నీరుకంటి శ్రీనివాస్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల భూటకం కెసిఆర్ మేనిఫెస్టో :సిపిఎం



**దామరచర్ల సెప్టెంబర్ 17(మనం న్యూస్ ):** ఈరోజు దామరచర్ల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయం జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్ మాట్లాడుతూ గతంలో అమలు కానీ హామీలు ఇచ్చి మరో సారి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ మ్యానిఫెస్టో అని వారు అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 10 ఏండ్లు అయిన కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని చరిత కేసీఆర్ ప్రభుత్వంది..అసలు రేషన్ కార్డు ప్రజలకు ఇవ్వని చరిత్ర తెలంగాణ ప్రభుత్వంది. 10 యేండ్ల నుండి పెళ్లి అయ్యి,పిల్లలు అయిన ఎందుకు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదు. 400 లకు గ్యాస్ సిలిండర్ అన్న కేసీఆర్ ఈ పదేండ్ల లో ఎందుకు అమలు చేయలేదు. మొన్నటికి మొన్న వికలాంగుల పింక్షన్ ను 3016 నుండి 4016 చేసిన కేసీఆర్ ఎందుకు 6,016 రూపాయలు ఇవ్వలేదు...2 నెలల కే వికలాంగుల పై ఇంత ప్రేమ ఎందుకు. క్రమంగా 6, 016 పెంచుకుంటూ పోతా అన్న కేసిఆర్ మాటల్లో నిజమెంత. అసలు రైతుల ఊసే లేదు..వ్యవసాయానికి పెద్ద పీట ఎందుకు వేయలేదు? దళిత బంధు నిరంతర ప్రక్రియ అన్న కేసీఆర్ హుజూరాబాద్ ఎన్నిక ల్లో అమల్లోకి వచ్చిన దళిత బంధు ఎన్నిక దళిత కుటుంబాలకు 10 లక్షలు ఇచ్చారు? ఎంత మంది అర్హులకు ఇచ్చారు? ఇప్పుడు ఎన్నికల జిమ్మిక్కులు కావా? రైతు బంధు పెంచుతా అన్న కేసీఆర్ రైతులకు వచ్చే సబ్సిడీలు ఎందుకు తొలగించారు? సన్న బియ్యం రేషన్ దుకాణాలు ద్వారా పంపిణీ చేస్తున్నాం అని పలుమార్లు చెప్పిన కేసీఆర్ తిరిగి సన్న బియ్యం ఇస్తా అని చెప్పే సమాధానం లో నిజమెంత? అంటే ఇప్పటి వరకు దొడ్డి బీయ్యనే పంపిణీ చేస్తున్న అని ఒప్పుకోక నే ఒప్పుకున్నారా? మీడియా సాక్షిగా? అర్హులైన పేద మహిళలు ఇప్పటి వరకు అంటే పది ఎండ్ల లో కేసీఆర్ కు కనిపించలేదా? అర్హులు అయిన మహిళలు ఎవరు? వారి వివరాలు ఎందుకు చెప్పలేదు? 2018 మ్యానిఫెస్టోలో నిరుద్యోగ భృతి 3,016 రూ,,లు ఎక్కడికి పోయాయి? 2014 లో దళిత ముఖ్యమంత్రి ఎటు పోయే? కాపలా కుక్క ఎటు పోయే? కేసీఆర్‌కు పదవులు అక్కరకు లేవు అన్న మీరు ఇప్పుడు ఎవరు ఏలుతున్నరు? దళితుల కు ఇస్తా అన్న మూడు ఎకరాలు ఎక్కడ అమలు అయ్యాయి? కోడి,కుక్క,మేక,ఎక్కడ కట్టి వేయాలి,అల్లుడు ఎక్కడ పండాలి అన్న మీరు అందరికీ డబల్ బెడ్ రూం అన్నారు..ఎన్ని లక్షల మందికి మీరు ఇచ్చిన హామీని నేరవేర్చారు? దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేస్తారా? లిలక్ష రూపాయల రుణ మాఫీ అన్నారు..ఎంత మంది రైతులకు రుణ మాఫీ చేశారు? దానికి సంబంధించి శ్వేత పత్రం విడుదల చేస్తారా? ఇంటికో ఉద్యోగం అన్నారు..ఊరికి ఒక ఉద్యోగం ఇచ్చారా? దాని శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము మీ ప్రభుత్వానికి మీకు ఉందా? కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తా అని 2014 లో నే హామీ ఇచ్చారు? ఎంత మందికి మీరు రెగ్యులర్ చేశారు? శ్వేత పత్రం విడుదల చేయగలరా? పోడు భూముల్ని సాగు భూములుగా చేసి పట్టాలు ఇస్తాం అన్నారు..ఎంత మందికి పోడు భూములకు పట్టాలు ఇచ్చారు? లక్ష నాగళ్లతో రామోజీ ఫిల్మ్ సిటీ దున్నుతా అని 2014 నుండి మీరు అన్న మాటలు ఎటు పాయే? మీరు దిన్నినారా? లేక రెడ్ కార్పెట్ వేశారా? సి.యం కేసీఆర్? హుస్సేన్ సాగర్ ప్రక్షాళన జరిగిందా? కొబ్బరి నీళ్ళు గా మార్చారా? ఎంత మంది ఆ కొబ్బరి నీళ్లు తాగుతున్నారు ముఖ్యమంత్రి గారు? 2017 లో అసెంబ్లీ సాక్షిగా రైతులకు 26 లేదా 28 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉచితంగా ఇస్తాం అన్నారు..ఎంత మందికి ఇచ్చారు? ఇప్పుడు మ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలేదు? కొండ గట్టు బస్సు ప్రమాదం లో చనిపోయిన కుటుంబాలకు ఎంత మందికి నష్ట పరిహారం ఇచ్చారు? మీ ప్రభుత్వానికి శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా? మీ ప్రభుత్వం లో ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఎన్ని నోటిఫికేషన్ లు వేశారు? ఎన్ని పరీక్షలు నిర్వహించారు? ఎన్ని పరీక్ష ఫలితాలు వెలువడి అయిన తర్వాత రద్దు అయ్యాయి ? ఎంత మంది ఆత్మ హత్యలు చేసుకున్నారు? ప్రభుత్వం నివేదిక సమర్పించే దమ్ము మీకు ఉందా? కొలువులు కోసం కొట్లడే వారి పై ఎన్ని కేసులు నమోదు చేశారు..మీ పోలీసుల ద్వారా వేధించారు..ఎంత మందిని జైల్లో పెట్టారు..సమగ్ర నివేదిక తెలంగాణ ప్రజలకు మీరు ఇవ్వగలరా? ఉన్నత చదువులు చదువుకున్న వారికి కొలువులు గురించి ఎందుకు మ్యానిఫెస్టోలో ప్రకటించలేదు? 2014 లో ఏర్పడి ప్రభుత్వం ఎన్ని సార్లు డి.యస్.సి పరీక్షలు నిర్వహించింది? ఉన్న ఖాళీలు ఎంత? మీరు భర్తీ చేసింది ఎంత? ఎందుకు మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించలేదు? చిన్న పత్రికలు,పెద్ద పత్రికలు అని తేడా లేదు అందరికీ జర్నలిస్ట్ ల అక్రిడిటేషన్ కార్డులు ఇస్తాం అందరు జర్నలిస్ట్ లే అని 2014 కు ముందు నుండి పలుమార్లు ప్రస్తావించిన మీరు ఇప్పుడు ఎందుకు అక్రిడిటేషన్ కార్డు ఉన్న వారికే 400 గ్యాస్ సిలిండర్ అని ప్రకటన? ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న అక్రిడిటేషన్ లు ఎన్ని? పోరాడి , ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న తెలంగాణలో ఉన్న కార్డులు ఎన్ని? తెలంగాణ లో 100 కోట్ల జర్నలిస్ట్ బడ్జెట్ ఏ రంగాలో ఖర్చు చేశారు? ఆ సొమ్ము ఎవడి పాలు అయ్యింది? ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకొని ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి సమాధుల పై భవంతులు నిర్మించుకొని భోగ భాగ్యాలు అనుభవిస్తున్న దొర కుటుంబానికి చర గీతం పాడాలి....వచ్చే ఎన్నికల్లో చాలు దొర..ఇక సాలు దొర అంటూ బి.ఆర్.యస్ ప్రభుత్వాన్ని సాగ నంపాలి.. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, ఎర్ర నాయక్ , కోటిరెడ్డి, ఖాజా మొహిద్దిన్ ,బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలి



**మనం మోత్కూర్** రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పార్టీని గెలిపించాలని మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ తీపిరెడ్డి మేఘరెడ్డి కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు మంగళవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల నాయకులు కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయాలని 4వ బూత్ 5బూత్ నుండి అత్యంత మెజారిటీ కోసం ప్రతి కార్యకర్త కృషి చేసి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గెలిపించు కోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో 12 వార్డు కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి, బూత్ కన్వీనర్లు ఘనగాని నరసింహ,కూరెల్ల పరమేష్, బీఆర్ఎస్ నాయకులు కూరెళ్ల సైదులు, మెంట నాగేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవ్ మిర్యాలగూడ సేవ్ కాంగ్రెస్ పార్టీ టికెట్

- నిరసన ర్యాలీ కి మండలపరిధి నుఉడి భారీగా
- బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు
- నియోజకవర్గ కాంగ్రెస్ టిక్కెట్ బిఎల్ ఆర్ కే కేటాయించాలి
- నిరసన ర్యాలీలో పార్టీ జెండాలతో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 17, (మనం న్యూస్ ):** సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ కాంగ్రెస్ టికెట్ అనే నినాదంతో దామరచర్ల మండలంలోని రాళ్లవాగు తండా స్వర్గీయ శ్రీ రాగ్య నాయక్ స్మారక స్తూపం నుండి మిర్యాలగూడ పట్టణ ప్రధాన రహదారులు సాగర్ రోడ్డు వెంట ఫ్లైఓవర్ వరకు వరకు దాదాపుగా పదివేల మంది కాంగ్రెస్ కార్యకర్తలతో నిరసన ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి అడవిదేవులపల్లి మండల కేంద్రం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుఉడి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లినారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కె కెటాయించాలని కోరినారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాన్ని పొత్తులలో భాగంగా సిపిఎం కు కేటాయిస్తే మేము సహించేది లేదని హెచ్చరించారు. సర్వే రిపోర్ట్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ భత్తుల లక్ష్మారెడ్డి (BLR) గారికి టికెట్ కేటాయించకపోతే మేము ఏ త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉదయం 6 గంటలకు కనీసంగా టిఫిను కూడా చేయకుండా వేలాది సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు నిననందించడం గమనార్హం.

ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయటానికి సిద్ధంగా ఉన్నారని ఈ తరుణంలో ప్రజలను అయోమయానికి గురిచేసి కాంగ్రెస్ పార్టీ మరో తప్పు చేయొద్దని మండల కాంగ్రెస్ శ్రేణులం కోరుకుంటున్నాం అని అన్నారు. ప్రజలలో ఎలాంటి ఆదరణ లేని సిపిఎం పార్టీకి మిర్యాలగూడ టికెట్ కేటాయిస్తే దానికి కనీస డిపాజిట్ కూడా రాదని వారి ఓట్ బ్యాంకు వందల సంఖ్యలోనే ఉందని ఈ విషయాన్ని విస్మరించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మిర్యాలగూడ నియోజకవర్గ స్థానాన్ని సిపిఎం కు కేటాయిస్తే మా నియోజకవర్గంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఎవరు కూడా ఇక్కడ సిపిఎం కు మద్దతు తెలపడానికి సిద్ధంగా లేరని అందరూ ఇక్కడ సర్వే రిపోర్ట్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే(BLR)కు సీటు కేటాయించాలని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. సిపిఎం కు కేటాయించిన పక్షంలో ఏ ఒక్క నాయకుడు కార్యకర్త కూడా దానికి సహక రించే అవకాశమే లేదని అదేవిధంగా నియోజకవ ర్గంలోని ప్రజలు కూడా సిపిఎం పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా లేరని కావున కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి పత్రికా ముఖంగా తెలియజేస్తున్నా మని తెలిపారు. అయినవారు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండి మా ప్రజాప్రతినిధులను పట్టించుకోని పక్షంలో మేము ఎలాంటి త్యాగం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తుంచుకోవాలని అన్నారు. మా ప్రజా ప్రతినిధుల అందరి సూచనలు పెడచెవిన పెట్టి నిర్ణయాలు తీసుకుంటే మాత్రం మేము సహించేది లేదని మిర్యాలగూడలో సిపిఎం బిఆర్ఎస్ పార్టీలు ఒకటేనని ఇక్కడి పరిస్థితులను అవగాహన చేసుకోకుండా ఏదో ఒకరిద్దరి నాయకులు మిమ్ములను పెడదారి పట్టిస్తే మీరు వాళ్ళ మాటలు నమ్మి మిర్యాలగూడ అసెంబ్లీ స్థానాన్ని సిపిఎం కు కేటాయిస్తే అది మీరు చేసే క్షమించరాని తప్పవుతుందని దానికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరి%శీ% చారు. దయచేసి మిర్యాలగూడ సీటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే కేటాయిస్తున్నట్లుగా వెంటనే ప్రకటన చేయాలని మేము కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని పత్రికాముఖంగా కోరుకుంటున్నామని తెలిపారు. గెలిచే స్థానాన్ని సిపిఎం కు కేటాయించి చేజేతుల ఆ స్థానాన్ని కోల్పోకూడదని కావున సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ అనే నినాదంతో మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీకే కేటాయించేదాకా మా పోరాటం ఆగదని కాంగ్రెస్ పార్టీ నాయకులము కార్యకర్తలము ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేస్తున్నాం. తెలిపారు. కాంగ్రెస్ టికెట్ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సర్వే ప్రకారం ఏ అభ్యర్థి అయితే గెలుస్తాడో వారికే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని వారికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలం మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ మేమందరం తోడుగా ఉండి మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని రాజీవ్ గాంధీ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి చిరంజీవి బొడ్డుపల్లి నారాయణ. అన్నె బోయిన మల్లికార్జున్ శీలం వీరాంజనేయులు పసుపులేటి ఆంజనేయులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఎల్ఆర్ అభిమానులు తదితరులు ఉన్నారు

## మాల మహానాడు నల్గొండ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా జక్క ఇందిరా



**మాడులపల్లి అక్టోబర్ 17 (మనం ప్రతినిధి)** మాడుగుల పల్లి మండలంలో మాల మహానాడు నల్లగొండ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా గజలాపురం గ్రామానికి చెందిన జక్క ఇందిరాను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నాగటి జోసెఫ్ మాల మహానాడు జక్క నాగయ్య జిల్లా కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి మాడుగుల పల్లి మండల అధ్యక్షుడు జక్క నాగరాజు సూర్యాపేట జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వనపట్ల శోభ మాల మహానాడు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోదాటి శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి కోదాటి సాయి మాల మహానాడు రమేష్ మాల మహానాడు మహిళలు దాసరి రమణ జాగటి లక్ష్మి పెరుమాళ్ళ లక్ష్మి ఇండ్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- టిఆర్ఎస్ పార్టీకి యువత ఆకర్షితులవుతున్నారు
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 17 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టతో సబండ వర్గాలకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నారని ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గొంగిడి సునీత కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీకి యువత ఆకర్షితులు అవుతున్నారని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుదవారం మాదాపురం గ్రామం నుండి దాదాపు 200 మంది కాంగ్రెస్ యువజన నాయకులు మరియు కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో దొంతుల సతీష్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్రి సంతోష్ కాంగ్రెస్ యువజన నాయకులు సందెల నరేష్ కాంగ్రెస్ యువజన నాయకులు ఆరె కరుణాకర్ కాంగ్రెస్ యువజన నాయకులు సందల రమేష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి దాసరి హరీష్ బీజేపీ యువజన నాయకులు సిద్ధంకి శ్రీకాంత్ కాంగ్రెస్ యువజన నాయకులు యువకుల నరసింహులు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెంటయ్య మాది భద్రాచలం అధ్యక్షులు లోపల వరదయ్య మాజీ వార్డు సభ్యులు గార్లతోపాటు 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకిర్యాలలోని లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పైళ్ల



**బీబీనగర్: అక్టోబర్17, (మనం న్యూస్):** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, సర్పంచ్ అరిగె సుదర్శన్, ఆలయ ధర్మకర్తలు సోము రమేష్ కురుమ, డబ్బికార్ రాజేశ్వర్, ఉపసర్పంచ్ కొండూరు వెంకటేష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు నక్కీర్తి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్ఎస్ ను గెలిపిద్దాం అభివృద్ధికి బాటలు వేద్దాం



**మనం మోత్కూర్** మోత్కూర్ దాచారం గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు కడమంచి వస్తాద్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి,మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సొమ్మల్లు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పాముసుగుల్ల విష్ణుమూర్తి,నాయకులు అండెం రాజిరెడ్డి,సూరారం యాదగిరి,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్‌లో చేరిక

- గుండాల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

93



**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 17 (మనం న్యూస్)** గరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గుండాల మండలం మాచర్ల గ్రామం మరియు వెలమజాల గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినారు. సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలోని సిరిపురం సైదులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ కర్నాలు వెంకటయ్య మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సిరిపురం వెల్లి అందులో సూర్య నాయకులు సిరిపురం కాంగ్రెస్ నాయకులు నరకాన్ని దయాకర్ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు గార్లతోపాటు 150 మంది పార్టీ లో చేరారు. ధర్మజాల గ్రామం నుండి మేకల రమేష్ మాజీ సర్పంచ్ బిజెపి పార్టీ ఎలగందుల ఎల్లయ్య పత్తి దారుల సహకార సంఘం డైరెక్టర్ సంఫీ రాజేష్ వార్డు మెంబర్ తోటకూరి మల్లేష్ కాంగ్రెస్ హాలో న్రరంగా భాస్కర్ యూత్ నాయకులు గార్లతో పాటు 200 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ జడ్పిటిసి మందడి రామకృష్ణ ఏఎంసి వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ జెడ్పిటిసి గుండాల కొక్కుల కొండ రాములు పా చిల్లా సర్పంచ్ పందుల రేఖ యాదగిరి ఎంపీటీసీ పొన్నగాని మహేష్ మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ పందుల ఎల్లయ్య సీనియర్ నాయకులు అత్తి లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలగందుల స్వామి సీనియర్ నాయకులు పందుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై పోలీసుల నిఘా

## పటిష్ఠం ఎన్నికల కోడ్ ఉన్నందున పోస్టులు పెట్టేముందు జాగ్రత్త వహించాలి

- అడ్మిన్ అభ్యంతర పోస్టు పెట్టే వారి పట్ల జాగ్రత్త వహించాలి
- అభ్యంతరకర పోస్టు పెట్టినవారిని అడ్మిన్ తొలగించాలి: ఎస్ఐ కైగూరి నరేష్..




**మాడుగులపల్లి అక్టోబర్ 17 (మనం ప్రతినిధి)** ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎలక్షన్ కోడ్ ఉన్నందున సోషల్ మీడియాలో, వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, గ్రామపంచాయతీ గ్రూపుల్లో మరియు తదితర గ్రూపుల్లో అభ్యంతకరాల పోస్టులు పెట్టరాదని మాడుగుల పల్లి ఎస్సై కైగూరి నరేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వ్యక్తులను గాని పార్టీలను గాని రెచ్చగొట్టే విధంగా మరియు కించపరిచే విధంగా పోస్ట్ లు పెట్టడం ఎన్నికల సమయంలో సరికాదని వెల్లడించారు. అవమానపరిచే విధంగా పోస్టులు పెట్టడం వల్ల రెండు గ్రూపుల మధ్య వైశామ్యాలు సృష్టించడానికి ప్రయత్నించిన ఎడల అట్టి వ్యక్తుల పైన కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కావున గ్రూప్ అడ్మిన్లు అందరూ మీ మీ గ్రూపులో సభ్యులందరికీ తెలియపరచగలరు. పైన తెలిపిన విధమైన చర్యలకు ఎవరైనా పాల్పడే అవకాశం ఉంటే అట్టి వారిని గ్రూపు నుండి తొలగించాలని సూచించారు. లేని యెడల వాళ్ళు చేసే చర్యలకు అడ్మిను లు బాధ్యత వహించాల్సి వస్తుందని తెలియజేశారు. గ్రూప్ అడ్మిను లను ఎవరైనా బెదిరించిన పోలీసు వారికి తెలియపరచగలరు . శాంతి భద్రత విషయంలో అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# టిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులవుతున్న ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 15 (మనం న్యూస్)** టిఆర్ఎస్ పార్టీకి సంబంధం ఆకర్షితులు అవుతున్నారని ముఖ్యంగా యువత ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారని,ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని నిలయంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కాంగ్రెస్ పార్టీ కరుడుగట్టిన నాయకుడు ఆరే యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు దారా నవీన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో 200 మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు తనను ఆశీర్వదించారని ఆలేరు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని సబ్బండ వర్గాలకు కులమతాల కతీతంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించాలని మూడవసారి ఆశీర్వదించాలని ప్రజల ముందుకు వచ్చానని మీరు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆరె యాదగిరి గౌడ్, దార నవీన్ నేత కోమటిరెడ్డి యువసేన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గం లో గెలుపొం దేందుకు సైనికుల్లా కృషి చేస్తామని అన్నారు. రవీందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు రవ్వ వివేక్ యూత్ కాంగ్రెస్ నాయకులు 200 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోటిఆర్ ఎస్ మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెలిమెలి శ్రీధర్ గౌడ్ సీనియర్ నాయకుడు బల రామ స్వామి, బండి వాసు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



**నల్గొండ- అక్టోబర్ 17 (మనం ప్రతినిధి)** నల్గొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తో పాటు పలువురు కౌన్సిలర్లు మంగళవారం హైదరాబాదులోని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆగోతు ప్రదీప్ నాయక్, జేరిపోతుల అశ్విని భాస్కర్, ఖాయుమ్ బేగ్, బషీరుద్దీన్, పబ్బు సాయి శ్రీ సందీప్ లు ఉన్నారు. వీరితోపాటు తిప్పర్తి మండలం రామలింగాలగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ ముత్తినేని అనూష నగేష్ తో పాటు కనగల్ మండలానికి చెందిన పలువురు ఎంపీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన స్కీములన్నీ బిఆర్ఎస్ కాపీ కొట్టిందని విమర్శించారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో మోసపూరితమని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

# బీర్ల ఐలయ్యకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాడు

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీర్ల అనిత



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 17 (మనం న్యూస్)** బీఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చారని నియోజకవర్గంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బుధవారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాల కరపత్రాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు చూపిస్తూ వారికి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని బీర్ల ఐలయ్యను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ గుండు జ్యోతి అనిత శ్రీవాణి ఆండాలు సత్యలక్ష్మి, గుండు నరసింహ గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత వద్ద జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

## పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**బీబీనగర్: అక్టోబర్17,(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద మంగళవారం జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో దుర్గామాత ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, పట్టణ శాఖ అధ్యక్షుడు నారగోని మహేష్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల రఘునందన్ గౌడ్, సంతోష్ గుప్తా, మోయిన్, శ్రీధర్, సాయి, నర్సింహరెడ్డి, నరేందర్, శివ కుమార్, వెంకట్ రెడ్డి, నాయకులు కాసుల సత్యనారాయణ గౌడ్, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, కట్ట బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# అంకం మోహన్ మృతి బాధాకరం: బాలునాయక్



**చింతపల్లి అక్టోబర్ 17 (మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ అంకం మోహన్ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. మంగళవారం వెంకటేశ్వరనగర్ (మాల్) లోని ఆయన స్వగృహంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సమాజంలో ఉన్నతమైన కుటుంబంలో జన్మించి నేడు భౌతికంగా ఆయన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా నాయకులు కొండూరి పవన్ కుమార్, జగదీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహ్మద్ ఖలీల్ బేగ్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు హరిలాల్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముడిగా మల్లేష్ యాదవ్, కదారి జంగయ్య, మహమ్మద్ రషీద్, ఇమ్రాన్, రహీమ్, తదితరులు ఉన్నారు